**గురజాడ వీధి**

# మా బొంబాయి ప్రయాణం

## మధురాంతకం రాజారాం




ఉద్యోగ విరమణ చేసిన తర్వాత నాకు చేయడానికి నిర్దిష్టమైన పనేదీ లేకపోయింది. పత్రికలతోను, పుస్తకాలతోను ఎంతసేపని వేగించగలను? లేదంటే మా ఆవిడతో కబుర్లు పెట్టుకోవచ్చు. ఒక్కటే ఇబ్బంది! అణువునుంచి, బ్రహ్మాండంవరకు దేన్ని గురించి మొదలు పెట్టినా, మా ఆవిడ దాన్ని లాగి పట్టుకుని తెచ్చి తెచ్చి ఆఖరుకు తనకూ, తన సంసారానికో, నాకూ నా నరవారానికో అంటగట్టేస్తుంది. అందుకని పొద్దుపోని సమయాల్లో నేను వీధివైపు వసారా ముంగిట మా పెద్దలు కట్టించిపోయిన అరుగుపైన కూచుని కాలహరణం చేస్తుంటాను. 'ఏమండీ! టి.వి ఆన్ చేసేస్తిరా?' అంటుంది మా ఆవిడ లోపలినుంచి. నా పాలిటికి మా వీధి టి.వి సెట్టులాంటిదని ఆవిడ అభిప్రాయం. అరుగుపైన కూచోడంవల్ల ఎన్నో కథలూ, గాథలూ నా చెవిలో పడుతుంటాయంట! అక్కడ కూచోవడంవల్లనే గ్రామం రాజకీయాలు, సామాజిక విశేషాలు నాకు తెలిసొస్తూ వుంటాయట! పైగా ఎన్నెన్ని పాత్రలు, ఎన్నెన్ని ఉద్వేగాలు– మంద గమనాలు, ఉరకలు, పరుగులు, పలకరింపులు, పరిహాసాలు... నిజమే! మా ఆవిడ ఊహను కొట్టి పారెయ్యలేను. అయితే అంతటితో ఆగదే కథ! 'ఏమండీ! ఏ సీరియల్లో ఎన్నో ఎపిసోడ్ చూస్తూ వున్నారు?' అంటూ ఎలుగిస్తుంది వుండి వుండీ! ఎందుకులెండి! ఇదంతా టి.వి కొనలేకపోయిన నా ప్రయోజకత్వాన్ని ఎద్దేవా చేసే హేల!

ఒకనాటి సాయంకాలం అయిదు గంటలప్పుడు మా వీధి టి.వి సెట్టులో ఒక అపరిచిత వ్యక్తి ఉత్తరపు కొసలో వున్న సాయిబుల వాడనుంచీ, మా ఇంటివైపు నడిచొస్తూ నాకు కనిపించాడు. ఖచ్చితమైన అడ్డ పంచకట్టు, అరచేతుల ముతక చొక్కా, భుజంపైన గళ్ల తువ్వాలా, పొంకమైన కుదిమట్టపు ఆకారానికి బింకం దిద్దుతున్న కోర మీసాలు. ఈ వాలకంతో అతడు అచ్చమైన రైతు బిడ్డలా వున్నాడు. దగ్గరగా వస్తున్న కొద్దీ అతడి ముఖం చిడిముడి పాటుతోను, కోపాతిరేకంతోను ముటముటలాడిపోతూ వుండడం నేను గమనించాను. అయితే వసారాలో నేను కనిపించేసరికి ఆ ముఖ కవళికలు మారిపోయాయి. హఠా

త్తుగా అతడు ప్రసన్నవదనుడైపోయాడు. చిరు దరహాసం ముఖంలోకి వెలుగులు విరజిమ్ముతుండగా, 'దండాలు సార్! బాగుండారా? నేను జ్ఞప్తిలో వుండానా మీకు?' అని పలకరిస్తూ, నా ఎదుటకొచ్చి నిల్చున్నాడు.

తన సర్వీసు కాలాన్ని ఏడెనిమిది ఊళ్లకు పంచిపెట్టిన ప్రతి ఉపాధ్యాయునికీ ఎదురయ్యే చిక్కొకటి వుంది. అదేమిటంటే జిత్తెడు నిక్కర్లపైన జానెడు చొక్కాలు తొడుక్కున్న ఒకనాటి బుల్లి విద్యార్థులు పెరిగి పెద్దవాళ్లయిపోయి మీసాలతో గడ్డాలతో ఏ బజారులోనో, బస్సు ప్రయాణంలోనో హోటళ్లలోనో ఎదురుపడి నమస్కారమండీ అంటూ పలకరించడం! అప్పుడిక చూడుకోవలసిందే తమాషా! పట్టుకోదలచిన ఆవుదూడ మెడలోకి ఉచ్చులు విసిరినట్టుగా 'క్లూ' రాబట్టడంకోసం ఎన్ని ప్రశ్నలైనా గుప్పించాలి, 'ఏం చేస్తున్నావురా నాయనా! ఎక్కడున్నావు? హెల్త్ ఇన్స్పెక్టర్‌గా వున్నావా తిరుపతి మునిసిపాలిటీలో! నువ్వు మర్రిపాడులో నా దగ్గర చదువుకున్నావుగదూ! ఏమిటీ, మర్రిపాడుకాదా, శేషాపురమా! శేషాపురంలో మూకల చంద్రయ్య కొడుకువి గదూ! కాదా...?!' ఈ పద్ధతిలో చీకట్లోకి తూటాలు పేల్చుతూ వుండవలసిందే! అయితే ఈ పడుబాట్లన్నీ పడవలసిన అవసరం లేకుండా ఆగంతకుడు సజావుగా తన వివరాలన్నీ వల్లించి పుణ్యం గట్టుకున్నాడు- 'మీ దగ్గర చదువుకున్నాడ్నే. కట్టకింద పల్లెమాది. కదిరి నరసయ్య కొడుకుని...'

నాకు 'క్లూ' దొరికిపోయింది. మనసు పొరల్లోనుంచీ పాత జ్ఞాపకాలు ఉవ్వెత్తున పొంగి పైకొచ్చేశాయి. 'ఓరి నువ్వట్రా వెంకట్రమణా! అమ్మో అమ్మో ఎంతవాడైపోయావురా! నువ్వు చెప్పబట్టి సరిపోయింది గానీ, లేకుంటే బిక్కమొగం వేసుకుని చూస్తుండి పోయేవాణ్ణే! రా, కూచో. చాలా దూరం వచ్చేస్తివే ఏం పని మీదొచ్చినావు?' అంటూ నేనుగూడా ఎంతో ఆప్యాయంగా పాత శిష్యుణ్ణి దగ్గరకి రాదీసుకున్నాను.

ఆత్మీయంగా పలకరించేటప్పటికి వెంకట్రమణ మనసంతా విప్పి తన ఆత్మ ఘోషనంతా నాతో వెళ్ళబోసుకున్నాడు.

'ఏం చెప్పేది సార్! ముందుకు మూడడుగు లేస్తే వెనక్కు ఆరడుగులేసినట్టుంది రైతు పరిస్థితి. నేనయిదో తరగతిలో వుండగా మీరు మా వూరి నుంచీ వొచ్చేస్తిరి. అప్పట్లో అది బంగారు కాలం అనుకోవాల. తలచుకోగానే వానలు పడి, చెరువులు, సముద్రాల మాదిరిగా అంచులదాకా పొంగివచ్చి, ఏడాదికిరుగార్లు పంటలు పండితే రైతు ఈ భూభారమంతా చిటికెనేలితో మోసెయ్యడా సార్! వరసగా అయిదారేండ్లు సరిగ్గా వాన ల్లేక, పంటలు చేతికందక పోయేటప్పటికి ఏటిలో బోర్లేసేసిరి. ఏటి గట్లల్లో బోర్లేసేసిరి. ఏటిలో నీటి జల అడగంటిపోయ. చెరువులకు వరదలు రావడం పాతకాలం నాటి కతలైపోయ. ఊరి దావున వుండే నేల గదా, ఎందుకైనా మంచిది- పడివుంటే ఎప్పటికైనా పనికొస్తుందని, ఆశపోతులైన వాళ్లు చేతనైనంత మట్టుకు చెరువు బయల్లో గూడా ఎన్‌క్రోచ్‌మెంట్లకు పూనుకొన్రి. ఇన్నూట యాభై అడుగుల లోతున బోరింగేస్తే ఇక కపిల బావుల్లో నీళ్ళెక్కడుంటాయి? వట్టిపోయి అట్టడుగున జిల్లేళ్లు, ఉమ్మెత్తలు బలిసిపోయ. ఇన్నూట యాభై చాలదని ఇంకొకడు మున్నూరు దాకా వెళ్తే, వాడి తల దన్నే వాడొకడు ఏకంగా నన్నూరు దాకా వెళ్లిపోయ. రాబోయే కాలాల్లో పాతాళాన్ని తాకినా నీటి చెమ్మ అందకపోవచ్చునంటూ బెదగొట్టేసిరి, బతుకంటే బెదురుపాటు. బతుకంటే దిగులు. బతుకంటే భయం. ఇట్లా వుంది సార్ మా గతి...'

ప్రారంభమైన కొత్త ఎపిసోడ్‌లో తన భర్తకు కూడా ఒక పాత్ర లభించినట్టు పసికట్టిందేమో, మా ఆవిడ ఈవలికి వచ్చి గుమ్మంలోనుంచీ తొంగి చూసింది.

'తెలియడం లేదా కామాక్షీ! కట్టకింద పల్లెలో కదిరి నరసయ్య కొడుకు వెంకట్రమణ! పొట్టి బుడమకాయలా వుండేవాడు, ఇప్పుడు గట్టి యోధుడిలా తయారైనాడు గదూ!' అన్నాను.

'అవునా?'... విస్తుపోతూ కొనసాగించింది మా ఆవిడ. 'నాయనా వెంకట్రమణా! మీ అమ్మా, అయ్యా బాగుండారా? అయిదారేండ్లు మీ యింటి పక్కన మిద్దింట్లోనే కాపురముంటిమి, గుర్తుందా? మీ అమ్మ ప్రతిరోజూ ఓ గుండు చెంబు నిండుకూ చిక్కని పాలిచ్చేది. మా యింటి వాడుకకంతా సరిపోయేదనుకో! వుండుండు నాయనా, గుక్కెడు కాఫీ తాగిపోదువుగానీ...'

'ఉద్దేశం మంచిదే! కానీ కరెంటుండొద్దూ?... మేము కూడా కరెంటు స్టౌదాకా వచ్చేసినాములే వెంకట్రమణా!' అన్నాను.

'సార్, సార్! ఆ కరెంటు మాట మాత్రం నా ముందర చెప్పొద్దు. నాకు ఏడుపొస్తుంది' అంటూ ఆక్రోశించాడు వెంకట్రమణ. 'కడుపుమంట కావురానికి రేజీకటి మొగుడు దాపురించినట్టుగా ఈ కరెంటనేది మా దుంపతెంచి మా చేతి కిచ్చేస్తూ వుంది. ఇంట్లో దీపం వెలిగింది గదా అని మడి దగ్గరికి పరిగెత్తితే, వచ్చింది రామా వచ్చి, పోనూ పోవడంవల్ల, తీగ మొద్దు నిద్రపోతూ వుంటుంది. ఎప్పుడొస్తే అప్పుడే వేసుకుందాం లెమ్మని కొంచెం ఒరిగితే, మళ్ళీ తెల్లారుజామున మెలకువొచ్చేటప్పటికి షెడ్డు ముందరి లైటు వెలిగిపోతూ వెక్కిరిస్తూ


వచ్చేవారం
గురజాడ
వీధిలో
శ్రీకారం
రామ్మోహన్
'జాలిగుండె'



కోడలు పిల్లా - కొత్త సలహా




మురికి మటుమాయం  చేతులు మండవు  ఎక్కువ ఖర్చు లేదు
బావి నీటితోకూడా ఉపయోగించవచ్చును.




త్రిపుల్ ఎక్స్ XXX
సూపర్ పవర్ డిటర్జంట్ కేక్

డిస్ట్రిబ్యూటర్స్
భారతీ సోప్ వర్క్స్
ఇందిరాగాంధీ నగర్, 1వ లైను,
(నల్లచెరువు) గుంటూరు-3.
ఫోన్ : 225833, 223154

సలహా పంపిన ఈ వారం కోడలు పిల్ల :
S. జయశ్రీ, సోంపేట.
ఇలాంటి సలహాలు ఏ కోడలుపిల్లయినా మా కంపెనీ ఎడ్రసుకు కార్డుమీద పూర్తి ఎడ్రసుతో పంపవలెను. నచ్చినవి ప్రచురిస్తాం.

వుంటుంది. కరెంటొచ్చింది. నిలిచింది కూడా అనుకోండి! అందరూ ఒకేసారి స్విచాన్ చేసేస్తే ఓల్టేజీ చాలక చాలా మోటార్లు నీళ్ళెత్తడం మానేస్తాయి. ఎందుకులెండి! కరెంటు డిపార్ట్‌మెంటేమో పిల్లి. రైతులు ఎలకలు. పిల్లికేమో చెలగాటం. ఎలకలకేమో ప్రాణసంకటం...'

"అయితే సేద్యం బొత్తిగా గిట్టుబాటుగా లేదంటావా వెంకట్రమణా?' విస్మయంతో ప్రశ్నించాను.

'సరేలెండి! మజ్జిగకే దారి లేకపోతే ఇక పెరుగుకు చీటీ గూవానా! కట్టుబాటుకే దోవ లేకపోతే ఇక గిట్టుబాటు సంగతి అడగొచ్చునా? ఎరువులు వెయ్యకపోతే పంటకు సత్తవ వుండదు. మందులేయకపోతే రోగాలు బతకనివ్వవు. నారు నాటాల. కలుపు తియ్యాల. పంట కొయ్యాల. వాదె కొట్టాల. ఈ పన్లకంతా మనుషులు కావాల. రెండు పూటలా అన్నం పెట్టి, ముప్పైరూపాయలిచ్చినా మనుషులు దొరక్కపోయిరి. పంట ఇల్లు చేరినాక లెక్కచూసుకుంటే, పెట్టుబడి రూపాయి అయితే, ఫలితం యాభైపైసలే! చెల్లెండ్లు పెండ్లికెదిగి వొచ్చేసిరి. రివిన్యూ బిళ్ళమీద చేవ్రాలు పెట్టడం మామూలైపోయె! అప్పడాలోచిస్తి. ఇట్లా కాదురా నాయనా, ఇట్లనే కొనసాగితే ఓడ మునిగిపోతుందిరా తండ్రీ– అనుకుంటి. 'మాదర్చేద్ దేవుడికి గోదర్చేద్ పత్రి' అంటారు గదా! సరిగ్గా అటుమంటి పనే చేసేస్తి...'

'ఏం చేస్తివిరా నాయనా?' అంటూ నిర్ఘాంతపడిపోయాను.

'ఒక వ్యాపారస్తుడుండాడనుకోండి సార్! చింతపండులో నష్టం వొస్తే మిరపకాయలు. మిరపకాయల్లో నష్టం వొస్తే పసుపు. ఇట్లా 'బిజినెస్ మార్చుకోడా! రైతు మాత్రం వరిపంటనే పట్టుకుని ఎందుకు వేలాడాలి? ఈ ఆలోచన మనసులోకి రాంగానే ఒక ఎకరా నేల చెరకు తోటకు, ఇంకొక ఎకరా శనిక్కాయలకు కేటాయించేస్తిని. మిగిలింది పదెకరాల మెట్ట. అందులో తాతల కాలం నాటి మూడెకరాల ముదురు మామిడి తోపుతో కలిసిపోయేటట్టుగా, మిగిలిన ఏడెకరాల్లోను ఓ బోరింగేయించి మామిడి మొక్కలు నాటించేస్తిని. ఇదేమో లేదోటు. రెండుమూడేండ్లనుంచీ కోత కొస్తావుంది. ఈ మొత్తం తోటలో అయిదు సంవత్సరాల మాసూల్ని (ఫలసాయాన్ని) ఒకటిన్నర లక్షల రూపాయలకని వగదెంచి అమ్మేస్తిని...'

'మరింకేమయ్యా! మంచి ఆదాయమే గదా! టంచనుగా రెండున్నర వేలు నెల జీతమొచ్చినట్టే! కడుపులో చల్ల కదలకుండా హాల్లో ఒక తూగుటుయ్యాల వేయించుకోని, లది మెల్లగా ఊగుతుంటే నువ్వు తూగుతూ వుండిపోరాదా?' అన్నాను.

'సార్, సార్! ఏపాటి అదృష్టమైవా అడిగిరావాల గదా! లేదే! మళ్ళీ ఈ బాటలో కూడా ఎదురుదెబ్బలే తినాల్సివొచ్చెనే! వాడెవుడు సార్, రహమత్ బాషాగాడు! మీకు తెలిసే వుండాల. నేనడిగొచ్చిన రాతకొద్దీ వీదు నాకు దాపురించినాడు. రహమత్ బాషా అంటే గాలివీడు చినమస్తాన్ సాయిబు కొడుకు కదరా! నూరు ఆరైనా, ఆరు నూరైనా మస్తాన్ సాయిబు మాటకు నిలబడినోడు గదా! ఆ సాయిబు బతికినంత కాలం మన కట్టకింది పల్లెతోటల్లో ఇంకొక బేరగాడెవుడైనా అడుగుపెట్టినాడా? నీకేం భయం లేదు. పులి కడుపున మేక పుట్టుందా? ముందూ వెనకా చూడకుండా నీ తోట రహమత్ బాషాకిచ్చెయ్యమని అందరూ చెవిలో యిల్లు గట్టుకుని చెబ్తే, నేను నమ్మితి. నమ్మినందుకు నన్ను నట్టేట్లో ముంచినాడు గద సార్! అడ్వాన్సు పేరుతో మొదట ఒక అయిదువేలు పారేసినాడు. తొలి సీజను ఆఖరైనప్పుడు ఇరవైవేలు నా చేతిలో పెట్టినాడు. రెండో సంవత్సరం గోజారి, గోజారి ఇరవైఅయిదువేలు రాల్చినాడు. ఇకంతే సార్! మూడోయేడు నష్టాలొచ్చేసినాయని పత్తా లేకుండా పోయినాడు. నాలుగో సీజన్ను ఎప్పుడో జులై నెలలో పూర్తయింది. ఇప్పుడు జనవరి ఆఖర్లోకి వచ్చేసినాం, ఇప్పటివరకు నాకు ముట్టింది యాభైవేలు. ఈ లెక్కన వీదు ఒప్పందం నిలబెట్టుకుంటాడా, కళ్ళల్లో కారం చల్లతాడా అని నా అనుమానం, నూరంటే నోరు నొచ్చును. అన్ని వాయిదాలు పెట్టినాడు. పై శనివారం అంటాడు. వచ్చే నెల అయిదో తేదీ అంటాడు. పండుగ పోయిన మరుసటి రోజు రా అంటాడు. వద్దే వద్దు, నువు రానే వొద్దు. నేనే వొచ్చి డబ్బు నీ చేతికిచ్చి వొస్తాను అంటాడు. ఇట్లా ఎంత కాలమైనా మేఘాల్లో మెరవణి 'తిప్పిస్తాడే గాని, కాసు కళ్లకు జూపించడమే! ఇప్పడిది వాడు పెట్టిన ఆఖరి గడువు. 'సరిగ్గా నాలుగ్గంటల కింటికి రా. ఒకవేళ నేను లేకపోయినా నా భార్య దగ్గర ఇచ్చిపోతాను. నీకివ్వాల్సిన డబ్బులో ఒక యాభైవేలు ఆమె పువ్వుల్లో పెట్టి నీ చేతికిస్తుంది' అని అరచేతిలో స్వర్గం చూపించినాడు. బస్సెక్కి వొచ్చి లంగరుఖానాలో దిగి, ఇంతకుముందే ఇట్లా నడిచి మీ యింటిముందునుంచే రహమత్ బాషా ఇంటికి వెళ్తి. ఇంట్లో లేడనే భార్య చెప్పడం!



**నమ్మకం**

సంజయ్‌కపూర్‌కు సెంటిమెంట్లు చాలానే ఉన్నాయి. ఇంటి నుంచి బయల్దేరేముందు మంచినీళ్ళు తాగడట. తన పుట్టిన రోజున ఏ సిన్మా కూడా ఒప్పుకోడట. అలా చేస్తే సిన్మాలు తుస్సుమంటాయని భయమట.

నమ్మొచ్చునా ఆ మాట! సారంగం మాదిరిగా ఒక ఫర్లాంగు దూరం వుండే యిల్లు. అందులో ఏ అడ్డు గోడ వెనకన, లేదా ఏ మూల చాటున నక్కికూచున్నాడో ఏం చెప్పగలం? 'డబ్బు సంగతి నాకేం తెలీదే! నాతో ఏమీ చెప్పలేదే!' అంటుంది బీబీ. చూస్తిరా సార్, వాడు నన్నెంత చచ్చు దద్దమ్మగా చేసి నిలబెట్టినాడో! అయితే ఒకటి. ఈ రోజు తప్పించుకున్నాడు సరే! రేపైనా నా చేతికి దొరకదా? మర్నాటికైనా నా పిడికిట్లో చిక్కడా? చొక్కాయ పట్టుకుని బరబరా బజార్లోకి ఈడ్చుకపోతాను. పదిమంది పెద్ద మనుషుల్ని చేర్చి 'ఇంతగా వగలేనోడివి, వ్యాపారంలో కెందుకు దిగితివి?' అని అడుగుతాను. నువ్వు తినేది అన్నమా, గడ్డా అని నిలదీస్తాను. ఆ రహమత్‌గాడు ఏమనుకుంటా వుంటాడో నాకు తెలియదు. నేను కదిరి కాటమరాయడి మనవణ్ణి. నరసయ్య కుమారుణ్ణి. నా దబ్బు నాకు ముట్టకపోతే నేనీ మాంగోనగర్‌నే తల్లక్రిందులు చేసి పారేస్తాను...'

అసలు పేరయితే వేరే వుంది కానీ, మామిడి కాయల ఎగుమతిలో దక్షిణాది రాష్ట్రాలలో ఒక ప్రధాన కేంద్రమైన తర్వాత మా వూరు 'మాంగో నగర్'గా ప్రసిద్ధికెక్కిపోయింది. ఇన్నూరు మందికి పైగా చోటా బడా వ్యాపారస్తులు (వీరిలో ఎక్కువమంది ముస్లింలు) యుద్ధభూమిలో స్కంధావారాలు వేసినట్టుగా, కొబ్బరిమట్టలతో అరవై డెబ్బై కొటాయిలు వేసి, పడమర మొలకల చెరువునుంచీ తూర్పున శ్రీకాళహస్తిదాకా, ఉత్తరాన తలకోన నుంచి దక్షిణాన సత్యవీదు దాకా మామిడితోపుల మహాసూలంతా సంవత్సరాల పథకం కింద కొనేసి, తమ రాజ్యాన్ని ఇంచుమించుగా జిల్లా అంతటికీ విస్తరించుకున్నాక మాంగోనగర్ జయపతాకం దూరప్రాంతాలకు తెలిసేటట్టు రెపరెపలాడసాగింది. మందులు కొట్టడానికి, కాయలు దించడానికి జట్లు జట్లుగా బయల్దేరివెళ్ళే వ్యవసాయ కార్మికులు, సీజను ప్రారంభం కాగానే తోటల దగ్గరనుంచీ మండీల దాకా కాయలు రవాణా చేసే ట్రాక్టర్లు, మినీ లారీలు, అహమదాబాదు, నాగపూర్, బొంబాయిల వైపునుంచి కదిలే గుట్టల్లా వచ్చి రోడ్డుపైన నిలబడిపోయే రాక్షస లారీలు, వాటికి సరుకెక్కించే కూలీలు, మహానగరాల్లోని పళ్ళ మార్కెట్‌లకు మాంగో నగర్‌లోని మండీలకు మధ్య దళారీలుగా వ్యవహరించడం కోసం వచ్చి విడిది చేసే సేట్లు, శ్రీమంతులు, వీళ్ళందరి కోసం వెలకొన్న కూల్‌డ్రింక్ షాపులు, మందు కొట్లు, నాష్టా అంగళ్ళు, భోజన హోటళ్ళు; ఈ రద్దీలో మంచి దారి చేసుకోలేక స్కూటర్లు, బస్సులు ఎక్కడివక్కడే నిలిచిపోవడం వల్ల ఏర్పడే ట్రాఫిక్

జామ్‌లు, ఇదంతా ఒక గ్రామీణ ప్రాంతంలో ఒక అర్బన్ గందరగోళానికి జరిగిన రూపకల్పన లాగే వుంటుంది. ఒక సీజనులో వ్యాపారం జోరుగా సాగితే మావూరి పాదుషాలు టిన గర్ నుంచో, మాంబళం నుంచో దొంగిలించి తెచ్చినట్టుగా మా వూళ్ళో సరికొత్త భవంతులు కట్టేస్తారు. ఫ్రిజ్‌లతో, కలర్ టీవీలతో, దివాన్ మంచాలతో, అద్దాలు బిగించిన గాడ్రెజ్ బీరువాలతో, వెస్పా రాజదూత్ హీరో హోండా లాంటి వాహనాలతో డేరిసంతా నింపేస్తారు. అయితే పన్నెండేళ్ళకొకసారి కాచే దేవతా వృక్షంలా మామిడికాయల వ్యాపారం సానుకూలంగా కొనసాగడం కూడా అయిదారేళ్ళ కొక్కసారి మాత్రమే! మిగిలిన సీజన్లు కొన్నింటిలో లాభాలు అంతంతమాత్రంగానే వుండొచ్చు. కొన్ని సందర్భాల్లో పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవచ్చు. కొన్ని సంవత్సరాలలో భారీ నష్టాలు ఎదురుకావచ్చు. ఏమైనా లాభనష్టాలు రెండింటినీ ఒకే రకంగా స్వీకరించడానికి అలవాటుపడిపోయింది మాంగోనగర్! పులిసిన కల్లును, కరుగుతున్న సీసాన్ని ఒకే రకమైన చిత్తవృత్తితో సేవించే సంయమీంద్రుడిలా అది గెలుపుకు పొంగిపోదు, ఓటమికి క్రుంగిపోదు, వరదను వానకు వదరదు. తాటాకు మంటలకు బెదరదు. అలాంటి 'ఉక్కు కోట' మాంగోనగర్‌ను తాను తల్లక్రిందులు చేసి పారేసేటట్టు వెంకట్రమణ చెబుతుంటే నాకు నవ్వొచ్చింది. అయినా భావ్యంగా వుండదని నవ్వును వెలుపలికి రానివ్వకుండా లోలోపలే దాచుకున్నాను.

'నాయనా వెంకట్రమణా! రహమత్ బాషా కూడా నీ మాదిరిగా నా దగ్గర చదువుకున్నవాడే! వయసులో చిన్నవాడైనా బుద్ధిమంతుడు.. నీ డబ్బు ఎగ్గొట్టి వాడెక్కడికి పోతాడు చెప్పు. మళ్ళీ రైతుల దగ్గరికి రావాల్సిందే కదా! వాడికి నేను చెబుతాన్లే. నువు తొందరపడొద్దు'- అంటూ పాత శిష్యుణ్ణి సముదాయించడానికి ప్రయత్నించాను.

* * *

మా వూరికి పడమటుగా ఒక ఫర్లాంగు దూరంలో మామిడి తోపు లోపలికి చొచ్చుకుపోయినట్టు సినిమా థియేటరుంది. ఏర్ కండిషన్డ్ కాకపోయినా ముదురు మామిడిచెట్ల కొమ్మలు పంకాల్లా కదిలిపోతూ చల్లటి గాలిని ప్రసరిస్తుంటాయి. ఊళ్ళో కరెంటు లేకపోయినా థియేటరుకు జనరేటరుంది. అందువల్ల మా వూరివారి పాలిటికి ఇంటికన్నా థియేటరే పదిలం! వెంకట్రమణ నాతో మాట్లాడిన నాటి సాయంకాలం నేను మొదటి ఆటకు వెళ్ళి, పై వరుసలోనే ఒక మూలగా కూచున్నాను.

సినిమా ప్రారంభం కావడానికి రెండు నిమిషాలు ముందుగా రెండు ఆకారాలు ఎంతో సయోధ్యగా ఒకదాని చేయి ఒకటి పట్టుకుని రంగశాలలో ప్రవేశించాయి. వెంకట్రమణను మాత్రం కొద్ది క్షణాల్లోనే పోల్చుకున్నాను. రెండో శాల్తీని పోల్చుకునేసరికి ఆశ్చర్యంతో బిర్రబిగుసుకుపోయాను. ఎవరో గాదు. సాక్షాత్తు రహమత్ బాషా!

కనిపించగానే చొక్కా పట్టుకుని బజార్లోకి లాక్కొస్తానన్న ప్రతిజ్ఞ ఏమైంది? పెద్ద మనుషుల నడుమ పరువు తీసేస్తానన్న సవాలేమైంది? నీట తడిసిన టపాకాయలా వెంకట్రమణ ఎందుకు తుస్సుమన్నాడో నాకు బోధపడనే లేదు. అయితే ఒకటి. అమ్మేవాడికి కొనేవాడికి మధ్య అవగాహన ఏర్పడడం మంచిదే గదా! అంతకుమించి నేనా విషయాన్ని పట్టించుకోలేదు.

అయితే మరునాటి ఉదయం నేను టిఫిను చేశాక దినపత్రిక చూసుకుంటూ వుండగా చడీ చప్పుడు లేకుండా సెల్లరూ బయ్యరూ ఇద్దరూ కూడా హాల్లోకి వచ్చేశారు. వీరబ్రహ్మంగారి ఎదుట సిద్ధయ్యలా నా పాదాల కిరువైపులా నేలపైనే బైఠాయించేశారు. 'ఏమిరా నాయనా, ఇట్లా వచ్చేసినారు?' అంటూ పలకరించాను.

'ఏం చెప్పేది సార్! మీరు మాకొక కథ చెప్తావుంటిరే, వాలిని గురించి! వాలితో పోట్లాడేదానికి ఎవ్వడైనా పోనివ్వండి. అట్లా వెళ్ళినవాడిలోనుంచి సగం బలం వాలికే దఖలుపడిపోయేదంట! ఈ



## రవీనాదావా

లిఖితే లిఖితే లవ్ హోజాయే అంటూ రోటోమాక్ పెన్నులకు పోజిచ్చిన రవీనా టాండన్ ప్రస్తుతం ఆ కంపెనీపై మండిపడుతోంది. ఆ యాడ్ కాలవ్యవధి ఏడాది అని కాంట్రాక్టు కుదుర్చుకుందట. ఏడాది దాటినా ఇంకా వేస్తున్నారని మండిపడుతూ వారిపై కోర్టుకెళ్ళడానికి ప్రయత్నిస్తోంది.



## పాపం అక్షయ్

అక్షయ్‌కుమార్ పూజా భట్‌లాంటి కొత్త మానసిక పరిపక్వత వున్న కొలీగ్స్‌తో నటించేటప్పుడు వాళ్ళతో మాట్లాడడట. ఓ మూల కూర్చుని దిక్కులు చూస్తుంటాడు. ఈ మధ్య అతని గర్ల్‌ఫ్రెండ్ రవీనా ఎక్కువ గోవిందాతో కాలం గడుపుతుండడంతో అతనికి దిగులు ఇంకా ఎక్కువైంది.


కలర్ టి.వి. రూ. 300లకే



ఆశ్చర్యంగా వుందా? కాని ఇది నిజం. దేశంలోనే మొట్ట మొదటి సారిగా స్కీము క్రింద జపాన్ మోడల్ రేడియో సైజు రంగుల టి.వి.ని పొందండి. చక్కని ధ్వని, అందమైన చిత్రం, 8 సం.ల గ్యారంటీ, స్కీముని సద్వినియోగపరుచుకొనండి. టి.వి.తోపాటు కెమెరా ఫ్రీ.

SANDEEP TRADING CO. (P.K.)
P.O. MAIRA BARITH (GAYA)

ఫ్రీ ఫ్రీ ఫ్రీ
మహిమగల సిద్ధ ఉంగరము ఉచితము




మీరు చింతించుచున్నారా. ఈ రోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుట వల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ సొమ్ములగును. వ్యాపారమునందు లాభం, కోర్టు వ్యవహారములందు జయము, పరీక్షల యందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగం, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి మరియు మీ జీవితాను సుఖమయము చేసుకోండి.

MISHRA JYOTI SALYA (P.K.)
P.O. MAIRA BARITH (GAYA)

రహమత్ బాషా ఆ వాలికేమాత్రం తీసిపోయే వాడుగా లేదు. కొండంత కోపంతో వెళ్ళినా సరే, ఆ కొండను దూదిపింజగా మార్చేసి 'ఉఫ్' మని వూదిపారెయ్యడం వీడి చేతనౌను. అమ్మో, మాటల మంత్రగాడే ననుకోండి! అందుకనే ఇట్లా కాదని వీణ్ణి మీ దగ్గరికి ఈడ్చుకొచ్చేస్తిని. ఆ చెప్పే మాటేదే మీరూ వినాల. మళ్ళీ ఆ మాటలో ఏదైనా తేబందు వస్తే, ఉళ్లో వీడికి ఉప్ప పుట్టకుండా చెయ్యాల. మీరే నాకు జవాబ్దారీ. ఇంక నేను ఏది మాటలు నమ్మేది లేదు...'

'పరవాలేదు. జవాబ్దారీగా వుంటానని ఒప్పకోండి సార్!' వెంకట్రమణ మాటలకు అడ్డుతగులుతూ ప్రారంభించాడు రహమత్‌బాషా. 'పొద్దు వుడ్తే పొద్దు పోతే రోజుకు పదిసార్లయినా మీ యింటి ముందు నుంచి తిరగాల్సినవాణ్ణి. మీ మాట మీరిపోతానా! 'నీతి లేనివాడు కోతి కంటె నీదు' అని నూరిపోసింది మీరే గదా! వ్యాపారమన్నాక ఒక ప్పడంతా కలిసేరావచ్చు. ఇంకొకప్పుడు చుక్కెదురూ కావచ్చు. ఏమైనా గాలివానలు పట్టుకోని కాయలు ఒడికూరమూ (పూర్తిగా) రాలిపోతే, వున్న నేల తెగనమ్మి, రైతుల కప్ప తీర్చిన గాలివీడు వినమస్తాన్ సాయిబు కొడుకుని సార్ నేను! అంతకూ యింతకూ నా గుండె దిగజారిపోతాదా? ఏం మాట! లేదంటే మీరు పెద్ద మనసు చేసి నా కష్టాలు, బాధలూ కూడా చెవిలో ఏసుకోవాల. కోటి విద్దెలూ కూటి కోసరమే గదా! అందులో మామిడి కాయల బిజినెస్సుకు మించిన మాయా బజారు యింకొకటి వుండదు. ఎట్లాగంటారా? ఒక తోట ఎర్రావారి పాళెం దగ్గరుంటుంది. ఇంకొకటి పలమనేరు దగ్గర దండుపల్లెలో వుంటుంది. మరొకటి కార్వేటినగరం యిలారాలో వుంటుంది. ఒక్కొక్క తోట దగ్గిరా ఎవణ్ణో ఒకణ్ణి నమ్మి కావలికి పెట్టాల. వాడే దొంగైపోతే ఏం చెయ్యాల? అదట్లా వుండనీ. చెట్టుకు పూత పట్టినప్పటినుంచి, కాయ బొంబాయి మార్కెట్లో అమ్మకమయ్యేలోగా ఎన్నెన్ని గండాలు! మడత తెగులు, మరక రోగం, పసుపుచుక్క, రొస్టు- ఇవికాక మంచు జాస్తి అయితే తేనెమంచు, సరిగ్గా వానల్లేకపోతే కాయ సైజుకు రాక గిడసబారిపోవచ్చు. చింతకాయల కాలంలో పెనుగాలులు వీచినా, గాలివానలు పట్టుకున్నా కాయలు కుప్పలు తెప్పలుగా రాలిపోవచ్చు. వానతో కలిసి వడగండ్లు కూడా పడినాయంటే, మామిడి కాయల వ్యాపారస్తుడి తలపైన శనిదేవుడు కూచున్నట్టే! సరే, అన్ని గండాలూ తప్పించుకుని సరుకు మండీలోకి వచ్చిందే అనుకోండి, సమయానికి లారీలు దొరక్కపోవచ్చు. నేను వెంకట్రమణ తోట కొని నాలుగేండ్లయింది కదా! అంతకుముందు రెండేండ్లనుంచి వానలకు కటకటగా వుంది. పాతిక వంతు పంట మాత్రమే బేరానికందింది. రావలసిన డబ్బులో సగమైనా చేతికి రాలా, అయినా ఎట్లనో వెంకట్రమణకు ఇరవైవేలు చెల్లిస్తి. ఆ పై సంవత్సరమేమయిందంటే, లారీ ఇక్కడి నుంచి బయల్దేరేదాకా బాగుంది. సగం దూరం వెళ్ళేటప్పటికి జోరుమంటూ జడివానలు ముంచుకొచ్చినాయి. అడ్డంగా ఏరేదో పొంగి పార్లింది: లారీ ఈ పక్కన నిల్చిపోయింది. వారం రోజుల వరకు కదిలే వీల్లేకపోయింది. పూర్తిగా పాడైపోతుందని అయినకాడికి అక్కడివాళ్లకు సరుకమ్మిపారేస్తినని లారీడ్రయివరు చెప్పడం. అందులో నిజమెంతో అబద్ధమెంతో ఆ దేవుడికే తెలియాల. అయినా అప్పడు కూడా ఎట్లనో ఒకట్ల వెంకట్రమణకు ఒకమొత్తం ముట్టజెప్పకుంటి. నాలుగో సంవత్సరం నష్టాలకు తట్టుకోని నిలబడడమే కష్టమైపోయ. ఈసారి ఇట్లా కాదనుకుంటి. కిటుకేందో తెలుసునా సార్! మేమంతా డబ్బు చేతిలో పెట్టుకోని వ్యాపారం చేసేటోళ్ళం కాదు. ఎవురి అంతస్తుకు తగినట్టుగా వాళ్ళు బొంబాయినుంచి అప్పలు తెచ్చుకుంటారు.



**అమ్మ కాబోతున్న పూజాబేడి**

సెక్స్ సింబల్‌గా పేరుపొంది ఫర్హాన్ అనే ముస్లిం కుర్రాడ్ని ప్రేమించి పెళ్లి చేసుకున్న పూజాబేడి ఇప్పుడు తల్లి కాబోతోందట. తెగ సంతోషపడిన ఆమె భర్త అనుక్షణం ఆమెను అంటి పెట్టుకుని తిరుగుతున్నాడు.

మా అల్లా దేముడు మక్కాలో వుండేట్టుగా, మీ యిందువుల దేముడు కాశీలో వుండేట్టుగా మామిడి పండ్ల దేముళ్ళు బొంబాయి క్రాఫోర్డు మార్కెట్లో వుంటారు. కట్టకింద పల్లెలు మట్టిగొట్టుకుపోయినా, మాంగోనగర్‌లు మగ్గి మురిగిపోయినా అక్కడ బొంబాయి క్రాఫోర్డు పండ్ల మార్కెట్టు మాత్రం దినమ్మూ ఒక తాళి కట్టించుకునే పెండ్లికూతురు మాదిరిగా కలకల్లాడిపోతూ వుంటుంది. మా మామిడి పండ్ల దేముళ్లే నిత్య పెండ్లికొడుకులు. మన కాయల్ని వాళ్ళు నికరంగా ఎంతకమ్మిందీ మనకు తెలియదు. ఇంతకమ్మినామని రాసి పెట్టిన లెక్కను చూపిస్తారు. అందులో వాళ్ళ కమిషను వాళ్ళు మినహాయించుకుని మిగిలింది మన ముఖాన పారేస్తారు. ఇంతకూ నా దేముడెవురో చెప్పలేదే! తోతారాం రాధేశ్యాం! వింటిరా సార్! ఈ దఫా ఆ మహానుభావుడు తోతారాం రాధేశ్యాం దర్శనం మీకు చేయించాలని నేనొక తీర్మానానికొచ్చేసినాను. ఎందుకంటారేమో! మా ఎవ్వారంలో మీరు పెద్దమనిషిగా వుండాలని వెంకట్రమణ కోరుకున్నాడు. అందుకని ఇతగాడు మీకు నాలుగు బుట్టల నిండుగా మల్‌గూబా, నీలం, కోలేపాడ్, బేనిషా పండ్లు ఇనాముగా ఇచ్చేటట్టు చెప్పినాడు. అప్పటికి నేనేనా నెల తక్కువగా పుట్టినోణ్ణి. నేను నా వంతు గురుదక్షిణగా మీకో సారి బొంబాయి చూపించాలని తలపెట్టినాను. ఏం బాదరబందీలుండవు. వ్యాపారం సాలు తీరూ ఎట్లా వుండినా మర్యాదా మన్ననా మాత్రం చెప్పతరం గాదు. వెంకట్రమణ కూడా వస్తాడు. ముగ్గురం ఇక్కడ రేణిగుంటలో త్రూ రైలెక్కేద్దాం. అక్కడ విక్టోరియా టెర్మినస్సుకే కారొస్తుంది. మనల్ని తీసుకపోయి లాడ్జిలో దించేస్తారు. మెస్‌లో ఫస్టు క్లాసు భోజనం. పలానా నాష్టా కావాలంటే అది నిమిషాల్లో రెడీ. కారులోనే ఊరంతా తిప్పి, చూడాల్సినవన్నీ చూపిస్తారు. రేపు బయల్దేరతామనగా ఈరోజున తోతారాం రాధేశ్యాం మనల్ని భేటీకి పిలిపిస్తారు. ఆ మారాజు నాకిచ్చే డబ్బులో నేను యాభైవేలు మీ చేతుల్లో పెట్టేస్తాను. మీరట్లనే దాన్ని వెంకట్రమణ కిచ్చెయ్యండి. ఈ ఎవ్వారమంతటితో ఫైసల్! ఈ ప్రయాణం వల్ల మీకు కలిగే ఖుషీలు రెండు. ఒకటి బొంబాయి బస్తీ చూడ్డం. రెండు, తోతారాం రాధేశ్యాం దర్శనం చెయ్యడం!. లేలేత అరిటాకు మాదిరుండే జరీ అంచు పంచను బిళ్ళగోచీ పెట్టుకుని కట్టుకునే తీరే పసందు. చెమటకు ఒళ్ళు చిరచిరలాడిపోతుందని బనీను గానీ, చొక్కా గానీ తొడుక్కోడు. అరటి కంబాలు మాదిరిగా తొడలు. నా కాళ్ళంత లావుగా చేతులు. సరికొత్త చాకిరేవు బాన మాదిరిగా బొజ్జ. పొట్టి క్రాపింగుపైన తెల్లటి గుడ్డతో కుట్టిన మడత టోపీ గ్యారంటీ. కళ్ళకు నల్లటి చలవద్దాలు వుండితీరాల్సిందే! మాగే వక్కానికి వచ్చిన రుమానీ పండ్లు రాసిపోసినట్టే వుంటాడు. హల్వాలో, గులాబ్ జాంలో, రసగుల్లాలో ఏం తింటాడో తెలియదు. కూల్‌డ్రింకులో, ఫ్రూట్ జూసులో, చెరుకు పానకాలో ఏం తాగుతాడో తెలియదు. ఒళ్ళు నున్నగా నిగనిగలాడిపోతూ వుంటుంది. ఈగ వాలిందంటే, కాళ్ళకు పట్టు దొరక్క సర్రున జారిపోవలసిందే!'

శరీరానికి బంగారు మలామా వేసుకుని, పద్మాసనం వేసుకుని కూర్చున్న చిన్న సైజు గోమతేశ్వరుడిలా నా మనో నేత్రాల ఎదుట తాండవింపసాగాడు తోతారాం రాధేశ్యాం. వెళ్ళాలి. తప్పకుండా బొంబాయి వెళ్ళాలి. ఎలాగైనా ఓ ఈగను ప్రాణాలతో పట్టుకుని అగ్గిపెట్టెలో వేసి తీసుకెళ్ళాలి. దాన్ని తో.రా. శరీరంపైన వదిలిపెట్టాలి. జలపాతంలో వ్రేళ్ళు తెగిన చెట్టులా అది ఆ శరీరంపైన ఎలా జారిపోతుందో తిలకించాలి. ప్రస్తుతానికిదే నా జీవితాశయం!